


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 8 ఆగస్టు 2025 7 పేజీలు




### సమన్వయంతో పని చేస్తూ

# ఫలితాలు సాధించండి

- రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న
- నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అధ్యాపకులు సమన్వయంతో పని చేస్తూ మంచి ఫలితాలను సాధించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న ఆదేశించారు. ఆయన గురువారం




ఉదయం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ కూడా ఆయన వెంట ఉన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చేరిన పేద, బడుగు, బలహీన, మైనార్టీ విద్యార్థినిల అభ్యున్నతికి అన్ని సబ్జెక్టుల అధ్యాపకులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాల్సిందేనని ఆన్నారు. కళా శాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టు లు నిర్వహించి మార్కుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించాలని (మిగతా 2లో)

### అధిక లాభాలు అందించే

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపు
- ఆయిల్ పామ్ సాగు అన్ని విధాలుగా శ్రేయస్కరం
- స్వీయ అనుభవాన్ని వెల్లడించిన ఆదర్శ రైతు గంగారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అధిక దిగుబడి, మంచి మద్దతు ధరతో గణనీయమైన లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు జిల్లాలోని ఆదర్శ రైతులు ముందుకు రావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన (మిగతా 2లో)





# ధ్వజస్తంభ ప్రతిష్టాపన..


### - పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం కృష్ణానగర్ తండాలో గల శ్రీరామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ధ్వజస్తంభనికి జలాభి షేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామ ఆలయాల్లో నిత్య పూజలు నిర్వహించాలన్నారు.కృష్ణానగర్ తండా అయినప్పటికీ ఆలయ అభివృద్ధికి గ్రామస్తులందరూ ఏకమవ్వడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు మాదరి మమత,మాజీ అధ్యక్షుడు సురేష్ నాయక్,రమేష్ నాయక్, అనిల్,ఒడ్డేన్న, నర్సింగ్ రావు,వినోద్,తదితరులు పాల్గొన్నారు.





# ఢిల్లీలోని సిఎం నివాసంలో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దా బీసీ రిజర్వేషన్ సాధన కొరకు కాంగ్రెస్ పార్టీ మహాధర్నా చేపట్టిన విషయం తెలిసిందే.అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం రోజు ఢిల్లీలోని సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ రిజర్వేషన్ పై చర్చించడం జరిగింది.తరువాత అనంతరం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ ) నూతనంగా నిర్మించిన ఇంద్ర భవనాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సందర్శించడం జరిగింది. ఇంద్ర భవనంలో కాసేపు పర్యటించి, భవనంలో ఉన్న ఆఫీసుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే వెంట పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఐ సి డి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, నిజామా బాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని రాజానగర్ కాలనీలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయినదానికి బిల్లులు మంజూరు అయ్యాయా?ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారును అడిగి ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇసుక, మొరంఅందజేస్తదని రవాణా ఖర్చులు పెట్టుకొని వాటిని తీసుకుని వచ్చినాణ్యతగా ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇంటి వివిధ (మిగతా 2లో)



# సమన్వయంతో పని చేస్తూ ఫలితాలు సాధించండి

**(మొదటి పేజి తరువాయి)**

అన్నారు. ప్రతిభలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు చదువుకునే విధంగా ఆసక్తినీ కలిగించాలని సూచించారు. అధ్యాపకులందరూ రాష్ట్ర ఇంటర్ బోర్డు సూచించిన టైం టేబుల్ ప్రకారమే తరగతులు నిర్వహించాలని, అలాగే ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఎంసెట్ జేఈఈ మెయిన్స్ లో ర్యాంకులు సాధించేందుకుగాను ఫిజిక్స్ వాళ యాప్ ఆన్లైన్ తరగతులను నిర్వహించి విద్యార్థులను చైతన్యవంతం చేయాలని అన్నారు. కళాశాలకు హాజరు కాకుండ ఆబ్సెంట్ అయిన వారి సమాచారం తల్లిదండ్రులకు సెల్ఫోన్ ద్వారా మేసేజ్ సమాచారాన్ని అందజేసే ప్రక్రియ ప్రయోగాత్మకంగా నిజామాబాద్ నుంచి ప్రారంభించాలన్నారు. కళాశాల మైదానాన్ని, తరగతి గదులను ఆయన స్వయంగా పరిశీలించి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కల పెంపకం, మైదానం చదును చేయించి విద్యార్థులకు చదువుకోవాలనే ఆహ్లాదకర వాతావరణం కల్పించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దడం పై ఆయన అభినందించారు. కళాశాలలో జరుగుతున్న విద్యా బోధన గురించి రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి స్వయంగా విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులదేనని ఆయన ఆదేశించారు. ఏ గ్రూపులో చేరిన విద్యార్థులు అయినా అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావాల్సిందేనని ఇందుకు శ్రద్ధ, సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెరగడం పట్ల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ చేస్తున్న కృషిని అభినందించారు. నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల రాష్ట్రంలోనే మోడల్ జూనియర్ కళాశాలగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కళాశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు.

# అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

**(మొదటి పేజి తరువాయి)**

సందర్భంగా, సహకార సంఘం ఎరువుల గోడౌన్ వద్ద స్థానిక రైతులతో భేటీ అయ్యారు. సంప్రదాయ పంటల స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేపడితే కలిగే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టిన నూత్ పల్లి గ్రామ ఆదర్శ రైతు గోపిడి గంగారెడ్డి కలెక్టర్ సమక్షంలో తన స్వీయ అనుభవాలను తోటి రైతులకు తెలియజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం తాను నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ సబ్సిడీతో ఆయిల్ పామ్ పంట వేశానని, ప్రస్తుతం తొలి దిగుబడి చేతికి వచ్చిందని రైతు తెలిపారు. అంతర పంట సాగు ద్వారా అదనపు ఆదాయాన్ని సైతం ఆర్జించడం జరిగిందని వివరించారు. డ్రిప్ ఏర్పాటు కోసం 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే డ్రిప్ పరికరాలను సమకూర్చిందని అన్నారు. తనతో పాటు మరో పది మంది రైతులు కలిసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట, సత్తుపల్లి ప్రాంతాలకు వెళ్లి ముందుగా ఆయిల్ పామ్ సాగును అధ్యయనం చేశామని, ఏ రకంగా చూసినా ఈ పంట అధిక లాభాలు అందిస్తుందని గమనించి తాము కూడా ఆయిల్ పామ్ సాగు చేశామన్నారు. పసుపు, మొక్కజొన్న వంటివి పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అని నిరూపితం అయ్యిందని రైతు గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బైబ్యాక్ ఒప్పందాన్ని అనుసరిస్తూ, ప్రీ-యూనిక్ కంపెనీ వారు మద్దతు ధర చెల్లిస్తూ పంట దిగుబడిని సేకరిస్తున్నారని అన్నారు. పంట సాగులో తనకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, పైపెచ్చు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుకు శ్రమ కూడా ఎంతో తక్కువ అని తన స్వియానుభావాన్ని వెల్లడించారు. ఏ రకంగా చూసినా అధిక ప్రయోజనాలు అందించే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదర్శ రైతు గంగారెడ్డిని అభినందించారు. ఇతర రైతులు కూడా ఇదే స్ఫూర్తితో ఆయిల్ పామ్ సాగును చేపట్టి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. ఈ పంట సాగుకు జిల్లాలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని, చేపూర్ వద్ద గల నర్సరీలో నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. స్థానికంగా జిల్లాలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కానుందని తెలిపారు. ఈ పంట గురించి, మార్కెట్ లో దీనికి గల డిమాండ్ గురించి ప్రతి రైతు తెలుసుకోవాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని, ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. ఈ పంట సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు సాలీనా 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇన్ పుట్ సబ్సిడీని రైతు ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ ను 90 శాతం సబ్సిడీతో మంజూరు చేస్తోందని, ఆయిల్ పామ్ మొక్కలపై కూడా సబ్సిడీని అందిస్తోందని అన్నారు. ఆయిల్ పామ్ బోర్డు ఉన్నందున పంట అమ్మకం, మద్దతు ధర విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదన్నారు. మొక్కలు అందించిన కంపెనీలే, బోర్డు ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని, అంతర పంట వేసుకొని అదనపు లాభాలను సైతం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం రూ. లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఒక్కసారి ఆయిల్ పామ్ సాగు చేపడితే, కనీసం ముప్పై సంవత్సరాల పాటు ఈ పంట ద్వారా ఏటేటా గణనీయమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

# సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ విద్యాలయంలో గురువారం రక్షాబంధన్ సందర్భంగా ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండి సుధాకర్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను తెలిపేందుకు పాఠశాలలో రక్షాబంధన్ ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, సాంప్రదాయ పండుగలను విద్యార్థులకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వారిని అన్ని రంగాల్లో ఉన్నత స్థితికి చేరే విధంగా తమ వంతుగా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు మోహన్ గౌడ్, రవి, బాబు, సర్దార్, పి ఈ టి బీరయ్య, సంధ్య పాఠశాల బాల బాలికలు ఉన్నారు.

# తల్లిపాలే బిడ్డక శ్రేయస్కారం

**- ఎల్లారెడ్డి ప్రాజెక్టు అడిషనల్ సిడిపిఓ ప్రసన్న**

**సూర్య,లింగంపేట్**



తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం అని ఎల్లారెడ్డి ప్రాజెక్ట్ అడిషనల్ సిడిపిఓ ప్రసన్న అన్నారు.ఆమె గురువారం తల్లిపాలు వారోత్సవం చివరి రోజు భాగంగా లింగంపేట్ మండలం లోని ముస్తాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.గర్భిణీ, బాలింతలతో మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే తల్లులు ముర్రు పాలు ఇవ్వాలని తెలిపారు. తల్లిపాలలో అనేక పోషకాలు ఉంటాయని బాలింతలకు సూచించారు.
రోగనిరోధక శక్తిని అందించడంలో తల్లిపాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు.ప్రీస్కూల్ పిల్లల్ని పెంచుకునే విధంగా అంగన్వాడీ టీచర్ కృషి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోనే గర్భిణీ,బాలింతలు భోజనం చేయాలని పేర్కొన్నారు.అంగన్వాడీ పిల్లలతో ప్రీస్కూల్ పాటలు పాడించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హారతి,అంగన్వాడి టీచర్ అంజలి,గర్భిణీలు,బాలింతలు ,పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

స్టేజీలను బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక, మొరం, ఇతర నిర్మాణ సాగుమాగ్రికి ఎలాంటి సమస్య తలెత్తకుండా రెగ్యులర్గా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి లను ఆదేశించారు. మార్కౌట్ చేసి నిర్మాణం ప్రారంభమైన అన్ని ఇందిరమ్మ ఇంట్లో వేగంగా నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# సబ్ కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య భీమ్గల్**



ఆర్మూర్ సబ్ కలెక్టర్ గా ఇటీవల బాధ్యత తీసుకున్న అభి గ్యాన్ మాల్వియా ను గురువారం నాయకులు కలిశారు. భీమ్గల్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు, సర్వ సమాజ్ కమిటీ మాజీ అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, సర్వసమాజ్ కమిటీ మాజీ సభ్యుడు బొదిరే విశాల్ సబ్ కలెక్టర్ ను కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భీమ్గల్ పట్టణ అభివృద్ధి కొరకు తనవంతు సహకారం అందజేయాలని కోరారు. సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి కొరకు తనవంతు గా సహకరిస్తానని పేర్కొన్నట్టు వారు తెలిపారు.

# ఖాజాపూర్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**సూర్య బోధన్ రూరల్**



సాలుర మండలంలోని ఖాజాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రక్షాబంధన్ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు ప్రతి స్త్రీలో సోదరిని చూసే విశాల దృష్టిని తెలిపే రక్షాబంధన్ వేడుకలు జరుపుకోవాలని, తన సోదరుని శ్రేయస్సు కొరకు ప్రతి సోదరి రాఖీలు కడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుంటూ నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరము దేశానికి రక్ష అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సాయిలు, హన్మండ్లు పాల్గొన్నారు

# ఓపెన్ పది, ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం


**సూర్య పెద్ద కొడప్గల్**

ఈ విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ పది, ఇంటర్ లలో ప్రవేశాలకు షెడ్యూల్ ప్రారంభం అయ్యిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద కొడప్ గల్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ %దీ%. కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏవైనా సమస్యలతో మధ్యలో బడి మానేసిన వారు 14 సం. వయస్సు కల్గి వుంటే పది పరీక్షలకు, పది పాసై రెగ్యులర్ గా ఇంటర్ చేయని వారు ఓపెన్ ఇంటర్ లలో ప్రవేశాలు పొందవచ్చని తెల్పారు. ఈ అవకాశం ఈనెల 18 వరకు మాత్రమేనని, ఇట్టి సువర్ణ అవకాశాన్ని సద్వినయోగం చేసుకుని పై చదువులకు, ఉద్యోగులు పదోన్నతుల కోసం అర్హత సాధించవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు పాఠశాలకు వచ్చి లేదా సెల్ నంబర్ 9705771871, 9493859898 లకు సంప్రదించాలని కోరారు...

# 105 సంవత్సరాలు వృద్ధురాలు మృతి

**- వెయ్యికి పైగా గర్భిణీలకు కాన్పులు చేసిన ఆదర్శ మహిళ**

**సూర్య బోధన్ రూరల్**



బోధన్ మండలం పెంటఖుర్ధు గ్రామానికి చెందిన దోబ్బ మారు బాయ్ 105 సంవత్సరాలు, గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. మారుబాయి గత 75 సంవత్సరాలుగా గ్రామంలో దాదాపు వెయ్యికి మందికి పైగా గర్భిణీలకు సుఖప్రసవాలు చేస్తూ సేవలందించిందని గ్రామ పెద్దలు శివ సాయి పటేల్, గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలు మరువలేనివని ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు.

# డిక్లరేషన్ బీసీల పేరుతో... డెసిషన్ మైనారిటీల కోసం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

**సూర్య ఇందూర్**

బీజేపీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ అన్ని వర్గల సంక్షేమే బీజేపీ లక్ష్యం అన్నారు సామాజిక న్యాయం బీజేపీ తోనే సాధ్యం అన్నారు.బీసీలకు న్యాయం చేసింది బీజేపీ మాత్రమే బీసీ ప్రధాని నరేంద్ర మోదీ మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్,ప్రసుత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము లాంటి సామాన్యులను గౌరవ స్థానాలకు చేర్చిన ఘనత బీజేపీదే. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఇచ్చి, మైనారిటీ రిజర్వేషన్ అమలు చేయడం మోసం కాదు అంటే మరేంటి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల కోసం ఏ పని చేశారో ఒక్కటైనా చెప్పగలరా బీసీ ఓటుతో గెలిచి మైనారిటీ వర్గాలకే పదవులు ఇచ్చారు కాంగ్రెస్ నాయకులు. బీజేపీ బీసీలకు గౌరవం, అవకాశాలు, భవిష్యత్తు ఇస్తోంది కాంగ్రెస్ మాయ మాటలు మాత్రమే.బీసీలను



ఓటు బ్యాంక్‌గానే కాదు, నాయకత్వ శక్తిగా చూస్తుంది బీజేపీ.మోదీ పాలనలో బీసీకి గౌరవం ఉంది కాంగ్రెస్ పాలనలో మోసం మాత్రమే ఉంది.బీసీల పేరుతో పిక్నిక్‌లు చేస్తున్న వారిని ప్రజలు ఎప్పటికైనా గమనిస్తారు.బీసీల హక్కుల కోసం పోరాడేది బీజేపీ .బీసీ ఓటుతో ఎక్కి, మైనారిటీ ఆశీర్వాదంతో పదవులు పంచుకుంటే అది సేవ కాదు, 'సెటప్ అని దుయ్యాబట్టారు డిక్లరేషన్ పేరు బీసీ%%% డెసిషన్ మొత్తం మైనారిటీ ఇదేనా కాంగ్రెస్ మంత్రిత్వ తంత్రం?అని హెద్దవ చేశారు ఎన్నికల ముందు బీసీ ప్రేమ... అనంతరం మైనారిటీ సెటిల్మెంట్ ఇది కొత్త రాజకీయ ప్రేమకథ బీసీలకు దక్కే న్యాయం ప్రెస్ నోట్‌లోనే మిగిలిపోతుందా అని తీవ్ర స్థాయి లో విరుచుకుపడ్డారు అదే విదంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు ఆగస్టు 15 వ తేదీ వరకు జిల్లా లో హర్ గర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలని పిలుపు నిచ్చారు ప్రతి మండల కేంద్రం లో ర్యాలీ లు, పోరాట యోధుల విగ్రహాల ను శృద్ధి చేయాలనీ అన్నారు, ఈ కార్యక్రమం లో ఆర్మూర్ మాజీ మున్సిపల్ చేర్మెన్ కంచెట్టి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,నిమ్మల శ్రీనివాస్,బీజేపీ నాయకులు డాక్టర్ కొండ ఆశన్న,అమంద్ విజయ్, రాంచందర్,మాస్టర్ శంకర్, సంతోష్, ముత్యాలు, నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,మల్లేష్ గుప్తా, రాదా, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రేవంత్ రెడ్డి మాట ఉత్త బూటకం**

**-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతి**

**సూర్య,లింగంపేట్**



రిజర్వేషన్ల పేరీట బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ లేక బీసీ రిజర్వేషన్లు ముందట వేసుకొని ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి మాటలు ఉత్త బూటకమేనని విమర్శించా రు.తెలంగాణలో గత 22 నెలల నుండి సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పిటీసిలు లేకుండా పాలన చేస్తున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామన్న ఉద్దేశంతో బీసీలను రిజర్వేషన్ పేరిట మోసం చేస్తున్న తెలివైన నాయకుడు రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు.బీసీ ఉద్యమంలో 42 శాతంలో బీసీల శాతంలో మైనార్టీ సోదరులను కలిపి బీసీలతో వారికి పొత్తు కుదురుచడం ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో నిర్వహిం చినటువంటి కులగణన కూడా తప్పులతడకగా నిర్వహించి బీసీలలో ఆయ న మైనార్టీ సోదరులను కూడా కలిపి బీసీలకు మరింత అన్యాయం చేయా లని చూస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఆంధ్యాల ఉదయ్, ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణు వర్ధన్,మండల ఉపాధ్యక్షుడు కోల అల్లూరి, భూత్ అధ్యక్షుడు తల్వార్ సాయిలు,బొల్లు గణేష్, చిరంజీవి,మహేష్, అశోక్, రవి,సిద్దయ్య, పాల్గొన్నారు.

# నాణ్యత పర్యవేక్షణ పై అధికారుల అలసత్వం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో కాంట్రాక్టర్ పనుల నిర్వహణ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం పనులపై మట్టిలో కలిసిన నాణ్యత అనే శీర్షిక సూర్య పత్రిక లొ ప్రచురితమై ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదు. అలాగేకాంట్రా క్టర్ తో అధికారులు కుమ్మక్కై పనులను అడ్డగోలుగా పనుల నిర్వహిస్తు న్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇట్టి పనులపై ప్రజలు బహిరంగంగానే ఆరోపణ చేసినప్పటికిని అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది ఏళ్ల తరబడి ఉండవలసిన ప్రహరీ గోడ నిర్మాణం నెలలో తరబడి ఉండే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత ఇంజనీరు నిర్మించే స్థలానికి వచ్చి పర్యవేక్షణ చేసి పనులను నాణ్యత పరంగా చేసేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. లేనియెడల ఈ విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్తామని గ్రామస్తులు అంటున్నారు.

# రైతుకు ధాన్యం డబ్బులు చెలింపు

**సూర్య మోపాల్**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన రైతు బక్క పోతన్న యాసంగి ధాన్యం 400 బస్తాలు మోపాల్ సొసైటీకి విక్రహించారు. రైస్ మిల్ వద్ద వరసలో ఉన్న లారీ లోని ధాన్యం బస్తాలు వర్షానికి తడిసిపోయాయి. 310 బస్తాల డబ్బులు ఖాతాలో జమ కాగా అన్యాయం జరిగిందని రైతు ప్రజావాణి లో కలెక్టర్ కు, పౌర సరఫరాల అధికారులకు విన్నవించారు. సదరు రైతు ఈ విషయాన్ని భారతీయ కిషన్ సంఘ్ ప్రతినిధులకు తెలియజేయగా మే 18వ తేదీన విక్రాయించిన ధాన్యం కోత పెట్టిన విషయాన్ని వారు వ్యవసాయ కమిషన్ ఛైర్మెన్ కోదండరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జిల్లా ఉన్నంతాధి కారుల పరిశీలనకు పంపగా అన్ని అంశాలను పరిశీలించి తప్పిదాన్ని గుర్తించారు. ట్రాన్స్ ఫోర్ట్ గుత్తేదారు కారణంగా నిర్ధారించి ఆయన నుంచి సదరు రైతుకు రూ. 60వేల చెక్కును ఇప్పించారు. తన పక్షాన నిలబడిన భారతీయ కిషన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు దేవుడి గారి సాయరెడ్డి, సహా కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భూమయ్య, నగర అధ్యక్షుడు దశరథ్ రెడ్డి ప్రతినిధులకు రైతు కృతజ్ఞతలు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున గుర్తింపు కలిగిన నలుగురిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నేతన్నలను కాపాడుకోవా లంటే వారు నేస్తున్న దుస్తులను ప్రతి ఒక్కరూ తీసుకునే విధంగా అవగా హన కల్పించాలని, ప్రస్తుత సమాజంలో అందరం కూడా వారు నేసిన దుస్తువులనే తీసుకోవాలని, అలాగే సమాజంలో నేతన్నలని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలనిఅందులో భాగంగా నలుగురిని దాసరి నారాయణ, బండారి గంగాధర్, ఇప్పకాయల గంగారాం,బాల నర్సు ను సన్మానించడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి గా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చాట్ల రాజేశ్వర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు శంకర్,చేనేత జిల్లా అధ్యక్షులు సబ్బాని ధర్మపురి ,రోటరీ జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర చేనేత ఐక్య వేదిక ఉపాధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, జిల్లా సెక్రెటరీ భుస వెంకట స్వామి, ట్రెసరర్ శాప నర్సింలు రోటరీ సభ్యులు కసప వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలి డాక్టర్ రోహిత్

**సూర్య నిజాంసాగర్**



వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ అన్నారు.గురువారం నిజాంసాగర్ ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగ ఈనెల11న ఆల్బెండజోల్ మాత్రలు 1నుండి 19సంవత్సరాల వయస్సు గల వారికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు సగం మాత్రను, రెండు సంవత్సరాల పైన వయస్సు ఉన్న వారికి ఒక మాత్ర చొప్పున నమిలి మింగాలని సూచించాలన్నారు.మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో,అంగన్వాడి సెంటర్ లలో పిల్లల కు ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో హెచ్ఈఓ లు వెంకటనారాయణ, మధుసుదన్, హెచ్ఎస్ లు చంద్రకుమారి, ఎలిజబెత్, హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీరు పొదుపుగా వాడుకోవాలి

## - ఈఈ బలరాం నాయక్

**సూర్య -నవీపేట్**



ఖరీఫ్ లో వర్షాభావ ప్రభా వం వల్ల పంటల ఎండు ముఖం పడుతున్న తరుణంలో రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు అందించాలని తెలపడ ంతో. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి స్విచ్ ఆన్ చేసి అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నీటిపారుదల శాఖ ఈఈ బలరాం నాయక్ విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఆరు మండలాల్లో గల 53793 ఎకరాలకు సాగునీరు అందించే అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు విడుదల చేయడం జరిగిందని అన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సామర్థ్యం 80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 40 టిఎంసిలు నిల్వ ఉండడంతో సాగునీరును ఆయకట్ట కింద గల రైతులు పొదుపుగా వాడుకొని నీటిపారు దల శాఖ అధికారులకు రైతులు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏఈ ప్రణయ్ రెడ్డి తోపాటు నీటిపారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.. మనమిద్దరం దేశానికి రక్ష...!

**-ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండగ వేడుకలు**

**సూర్య ఎల్లారెడ్డి**



నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.. మనమిద్దరం దేశానికి రక్ష.. అంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్లో గురువారం రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు విద్యార్థులకు ఉపాధ్యాయనీలు ఉపాధ్యాయులకు రాఖీ కట్టి పండగను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ... దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉం డాలని అన్నారు. రాఖి పండగ పురస్కరించుకొని ప్రతి ఒక్కరం ఒకరికొకరు రక్షణగా ఉంటూ దేశ రక్షణ, సంస్కృతి సంప్రదాయాల కోసం పనిచేయాల ని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాంధీ వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్ ఏబీవీపీ నాయకులు తులసిదాస్, వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ నియామకం

**సూర్య కామారెడ్డి**

భారత కమ్యూనిస్టు పార్టీ. CPI. కామారెడ్డి జిల్లా మూడవ సభలు 6 తేదీ మునూరు కాపు సంఘంలో నిన్న నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు CPI రాష్ట్ర కార్యదర్శి . కూనం నేనే సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే మరియు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్న మూడో మహాసభల నూతన కార్యవర్గం సభ్యులుగా. ఎల్ దశరథ్ వి ఎల్ నరసింహారెడ్డి. పి బాలరాజ్ దుబాస్ రాములు గంగాధర్ రాజిరెడ్డి శివప్రసాద్ ప్రవీణ్ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గంగా కౌన్సిల్ సభ్యులుగా ఎం రాజామణి విమల నాగమ ణి డి దేవయ్య బి బాలరాజ్ డి శంకర్ జి మల్లేష్ హైదర్ సిహెచ్ లక్ష్మణ్ ఎల్ శ్రీనివాస్ 21 మందితో నూతన కామారెడ్డి కౌన్సిల్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మూడవ జిల్లా మహాసభ లో. కామారెడ్డి జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా



సహాయ కార్యదర్శి గా పి బాలరాజు దుబాస్ రాములు రాష్ట్ర నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం నమ్మకంతో మూడో మహాసభల్లో మరోసారి జిల్లా కార్యదర్శిగా కామారెడ్డి పట్టణానికి చెందిన ఎల్ దశరథ్ నియమించినందున నిరుపేద ప్రజల కోసం రైతుల కార్మికుల ప్రజల సమస్యల పైన నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తానని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ని ప్రజాసంఘాలను కార్మిక సంఘాలను నిర్మాణానికి ముందు వరుసలో తీసుకెళ్తానని ఆయన అన్నారు. ఈ మహాసభకు 450 మంది సిపిఐ కార్యకర్తలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు హాజరైయాని ఆయన అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి విప్లవ అభినందనలు జిల్లా కమిటీ ద్వారా తెలియజేయడం జరిగింది అనం తరం. వివిధ వామపక్ష పార్టీల నుండి సిపిఐ లో రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో సిపిఐ లో సుమారు 30 మంది ఉమ్మడి జిల్లా నాయకత్వం చేరడం జరిగిందని ఆయన అన్నారు. వారని కలుపుకొని జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం నిర్వహిస్తానని ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వా నికి అభినందనలు తెలియజేస్తావున్నాం. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్ దశరథ్. సిపిఐ సహాయ కార్యదర్శులు పి బాలరాజ్ దుబాస్ రాములు బాన్సువాడ. నుండి భారీ సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరయ్యారు.

### నిజామాబాద్ నారాయణ పాఠశాలలో

## ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ పాఠశాలలో రక్షా బంధన్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, విద్యార్థులందరూ కలిసి రక్షా బంధన్ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.




అక్కా చెల్లెళ్ళు తమ సోదరులకు రాఖీలు కట్టి, ప్రేమ, ఆప్యాయతలను పంచుకున్నారు. పాఠశాల ఏజీఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ... "రక్షా బంధన్ అనేది సోదర, సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధాన్ని తెలిపే పండుగ. ఈ పండుగను జరుపుకోవడం ద్వారా,పిల్లలు ఒకరికొకరు సహాయం చేసుకోవడం, ప్రేమగా మెలగడం నేర్చుకుంటారు అని తెలిపారు. ప్రిన్సిపాల్ చందన మాట్లాడుతూ... సోదరులు ఎల్లప్పుడూ తమ సోదరీమణులకు రక్షగా ఉండాలని తెలిపారు. ఈ రక్షాబంధన్ వేదికలలో పాటశాల కోఆర్డినేటర్స్ అజీమా, కల్పన, వైస్ ప్రిన్సిపాల్ తిరుమల పాల్గొన్నారు. ఈ వేడుకలో భాగంగా, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి,వివిధ సాంస్కృతిక కార్యక్రమాల లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సోదరభావం,స్నేహ భావాన్ని పెంపొందించేలా ఉందని పాఠశాల సిబ్బంది తెలిపారు. నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి మరియూ డిజిఎం వెంకట రమణ రెడ్డి అందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తేలియజేసారు. విద్యార్థులలో సోదరభావం మరియు సోదరీమణుల విలువలను పెంపొందించడం కొనసాగించాలని ఆశించారు.

### ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బిజెపి మహాసంపర్క్ అభియాన్..!

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పోలింగ్



బూత్ నంబర్ 248 లో సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్ ఆధ్వర్యం లో ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు, మోదీ గారి పథకాల గురించి తెలి య చేసారు ఈ కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సబ్యులు మర్రిబాల కిషన్ .పట్టణ అధ్య క్షులు ఆగల్ దివిటీ రాజేష్ ,మండల అధ్యక్షులు, నర్సింలు .సీనియర్ నాయకులు కురుమ మల్లయ్య .ప్రధాన కార్యదర్శి పద్మ శ్రీను .ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్ . కోశాది కారి గజనాన్ .కార్యదర్శి అల్లం పందరి, యువ నాయకులు హరికృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కృష్ణవేణి పాఠశాలలో నమూనాఎన్నికల నిర్వహణ

**సూర్య వేల్పూర్**

మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికలను నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ పిల్లమారి శీను మాట్లాడుతూ ఎన్నికలు ఏ విధంగా



నిర్వహిస్తారు పిల్లలకు అవగాహన కొరకు ఎన్నికలు పూర్తి చేసే విధానం ఓటు వేసే విధానాన్ని సిబ్బంది ఏవిధంగా పని చేస్తారో వారికి అవగాహన కొరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బోజేందర్ ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**సూర్య మోర్తాడ్**



ప్రజలకు మేలు చేయ డంలో మోర్తాడ్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని నిజామా బాదు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పి. శ్రీదేవి ప్రశంసించారు. ఈ మేరకు ఆర్మూర్ కోర్ట్ న్యాయవాదుల బృందం మోర్తాడ్ కు వచ్చి లయన్స్ క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ కు న్యాయమూర్తి రాసిన లేఖను అందించారు. మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి ఫంక్షన్ హాల్ లో జూలై 26న నిజామాబాద్ న్యాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. చాలా ముఖ్యమైన కార్యక్ర మం కావడంతో మోర్తాడ్ లయన్స్ క్లబ్ ప్రత్యేక చొరవ తీసుకొని, ప్రజలను సమీకరించడంతోపాటు, వారికి అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చింది. కార్యక్రమం పూర్తిగా జయప్రదం అయింది. లైన్స్ క్లబ్ తీసుకొన్న చొరవను అభినందిస్తూ, న్యాయమూర్తి శ్రీదేవి లయన్స్ క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ కు వారి సేవలను అభినందిస్తూ ఒక లేఖను పంపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో లయన్స్ క్లబ్ తీసుకున్న చొరవ ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో కార్యక్రమాలను చేపట్టాలని, ఆ లేఖలో పేర్కొన్నారు. మోర్తాడ్ లయన్స్ క్లబ్ వారు గ్రామం తోపాటు మండలంలోని చాలా గ్రామాలలోనూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజల ప్రశంస లు పొందుతున్న నేపథ్యంలో న్యాయమూర్తి పంపిన ప్రశంస పత్రం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పబ్బ సంజీవ్ సంతోషం వ్యక్తం చేశారు. స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేసినప్పుడు ఆ కార్యక్రమాలను ప్రోత్సహించే పరిస్థితులు వచ్చినప్పుడు ఆ ఆనందము చెప్పలేనంత ఉత్సాన్ని నింపుతుందని సంజీవ్ స్పష్టం చేశారు.

## నులిపురుగు మాత్రలపై అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జిల్లా పరిషత్ హై స్కూల్ లో టీచర్లకు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, పిహెచ్చి, సిబ్బందికి ఎన్ డి డి ,నేషనల్ డి వార్మింగ్ డే,



నులిపురుగుల మాత్రలపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈనెల 11వ తేదీన నులి పురుగుల టాబ్లెట్స్ వేయడం జరుగుతుందని కాబట్టి దీనికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డాక్టర్ వీణ తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ శరత్ చంద్ర ,సి హెచ్ ఓ నారాయణ, సూపర్వైజర్ ఎస్తేరు, తబిత, తదితరులు ఉన్నారు.

## 40 సంవత్సరాలకు రేషన్ కార్డ్ పొందిన వ్యక్తి

**సూర్య మాచారెడ్డి**

కామారెడ్డి జిల్లా ఉమ్మడి మాచారెడ్డి పాల్వంచ మండలం ఎల్పుగొండ గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. దాదాపుగా 90 మంది



లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేయడం జరిగింది. ఈ పంపిణి కార్యక్రమం లో ఎల్పుగొండ నివాసి ఏక్బాల్ కు తను పుట్టి 40 సంవత్సరాలు పైబడిన ఇంతవరకు రేషన్ కార్డు లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసే విషయం. ఇట్టి రేషన్ కార్డుల పంపిణీలో తనకు రేషన్ వచ్చినందుకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అజహార్ మాట్లాడుతూ లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తూ ప్రజలకుఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశాడు. కార్యక్రమంలో సయ్యద్ ఇంతియాజ్, దేవరాజ్, పరశురాములు, గిరిగంటి నరసింహులు, నవీన్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంజారా భవన్ కు స్థలం కేటాయించాలి

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బంజారా భవన్, మందిరం కొరకు భూమి కేటాయిం చాలని కోరుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు లోక్యా నాయక్, మహమ్మద్ నగర్ మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు రమావత్ గోపి సింగ్ ల ఆధ్వర్యంలో మహమ్మద్ నగర్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సవాయిసింగ్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో మండల బంజారా సేవా సంఘం సభ్యులు, బంజారా పెద్దలు, నాయకులు, పాల్గొన్నారు.

## ప్రైవేటు నైట్ వాచ్ మెన్ పై దాడి

**సూర్య రెంజల్**

ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న వ్యక్తిపై దాడికి పాల్పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రైవేటు నైట్ వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి గాదె వీరయ్య పై ఇద్దరు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. నిన్న అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో విధులు నిర్వహిస్తుండగా, ఇద్దరు వ్యక్తులు అనుమానితులుగ తిరుగుతున్న వారిని అడగడంతో, నువ్వెందుకు అడుగుతున్నావు అని చెప్పి వాచ్మెన్ తో గొడవపడి గేటు దూకి అతనిపై కర్రలతో దాడి చేయగా, అతని భార్య శ్యామల అడ్డుకుంటే ఆమెపై కూడా దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరు జాదవ్ రాజుగా గుర్తించడం జరిగిందని, అతనితో పాటు మిత్రుడు ఉన్నాడని తెలపడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# తెలంగాణ ఉద్యోగుల పెండింగ్ సమస్యల వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం గత 18 నెలలుగా ఎదురుచూస్తూ అనేక పర్యాయాలు గౌరవ మంత్రుల కమిటీ సభ్యులతో IAS ల కమిటికి గౌరవ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి గారితో మంత్రివర్గ ఉప సంఘంతో అధికారుల కమిటీతో చర్చలు జరిపినప్పటికీ గౌరవ ముఖ్య మంత్రి గౌరవ మంత్రులు స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ ఉద్యోగుల సమస్యలు ఇంకా పెండింగ్లో ఉండడం శోచనీయమని TGEJAC కామారెడ్డి జిల్లా చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి ఈరోజు పెన్షనర్స్ భవన్ కామారెడ్డి లో ఏర్పాటు చేసిన టిజిఇజేఏసీ ప్రత్యక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు ప్రతి నెలకు 700 కోట్లు ఉద్యోగ లోకానికి చెల్లిస్తామని చెప్పినప్పటికీ నేటికి కార్యరూపం దాల్చకపో వడం, అలాగే ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి నేటికీ చేయకపోవడం ఉద్యోగ లోకాన్ని నిర్లక్ష్యం చేస్తున్నట్టుగా భావిస్తున్నామన్నారు.అలాగే 1.7. 2023 నుండి అమలు చేయాల్సిన నూతన వేతన సవరణ మాట ఎత్తకపోవడం అధికారుల కమిటీ TGEJAC ఇచ్చిన 57 డిమాండ్లకు సంబంధించిన నివేదికను ఇంతకాలం బయట పెట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా అని... ప్రశ్నించారు. కొన్ని శాఖల్లో ఉద్యోగుల ఖాళీలను తగ్గిస్తూ డౌన్ సైజు చేయాలని చూడటం దుర్మార్గం... కొత్త పోస్టులను సృష్టించే క్రమంలో ఖాళీలను కొత్త పోస్టులుగా అప్గ్రేడ్ చేస్తే సరిపోతుంది కనుక గౌరవ ముఖ్యమంత్రి యావత్ మంత్రిమండలి సభ్యుల ఆదేశాలను గౌరవించాల్సిన అధికారులందరూ ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారా అనే అనుమా



నం కలగకుండా ఉండాలంటే సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేస్తున్నాం అందుకే ఉద్యోగుల టిజిఇజేఏసీ కామారెడ్డి జిల్లా పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్న ఈ క్రింది ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాము,

**జేఏసీ ప్రధాన సమస్యలు:**

1) క్యాబినెట్ సమావేశంలో ఆమోదించిన విధంగా రాష్ట్రస్థాయిలో నెలకు 700 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలి గత నెల 517 ఈనెల 700 కోట్లు మొత్తం 1217 కోట్ల బకాయిలు ఈ నెలలోనే చెల్లించాలి 2) ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను జులై నెలాఖరు లోపే పూర్తి స్థాయిలో నిబంధనలను రూపొందించి అమలు చేస్తామని తెలిపిన ప్రభుత్వ అధికారులు నేటికీ కార్యరూపం దాల్చలేదు, వెంటనే చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో కమిటీని వేసి విధివిధానాలను ఖరారు చేయాలి. 3) పెండింగ్లో ఉన్న 5 DA లను తక్షణమే విడుదల చేయాలి. 4) కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(CPS) ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి. 5d) ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయుటకు తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలి. 6) 2003 DSC ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలి, కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదు, ఇటీవల హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 7) పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51% ఫిట్మెంట్ అమలు చేయాలి 8) వివిధ కారణాలతో సస్పెండ్ అయిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. 9) స్థానికత ప్రాతిపదికగా అదనపు పోస్టులు సృష్టించి జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి. 10) రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో నిబంధనలకు అనుగుణంగా పదోన్నతుల కమిటీలను సకాలంలో ఏర్పాటు చేసి, ప్రమోషన్లు ఇవ్వాలి అలాగే మిగతా పెండింగ్ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలి 11) నూతనంగా ఏర్పడిన మండలాలకు MPO మరియు MEO పోస్టులను మంజూరు చేయాలి 12) సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుపుతాం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జేఏసీ తమ సమస్యల పరిష్కారం కోసం 18 నెలలుగా వేచి చూసినప్పటికీ హామీలు మాత్రమే ఇచ్చిన ప్రభుత్వం ఇకనైనా ఆ హామీలన్నీ పరిష్కరించబడాలని కోరుతున్నాం.లేనట్లయితే రాష్ట్ర టిజిఇజేఏసీ ఆదేశానుసారం సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగ TGEJAC భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధం కావలసి వస్తుందని TGEJAC కామారెడ్డి జిల్లా పక్షాన జిల్లా చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి తెలియజేశారు.ఇట్టి సమావేశానికి ఎంప్లాయిస్ TGEJAC జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి Dr దేవేందర్, అడిషనల్ జనరల్ సెక్రటరీ అల్లాపూర్ కుశాల్, నిట్టు విట్టల్ రావు, నీలం లింగం , CH లింగం, హన్మంత్ రెడ్డి, K ఎల్లారెడ్డి , బట్టు రాజు, ఎం నాగరాజు , సాయిరెడ్డి , దేవరాజు , అంబీర్ మనోహర్ , లక్ష్మిరాజ్యం , Dr నిజాం, Md మఖ్బుల్ , శ్రీమతి మహమ్మదీ సుల్తానా , K మల్లేశం , S మోహన్ , విశ్వనాథం , తదితరులు హాజరైనారు.

## కుల బహిష్కరణ చేసిన విడిసి పై చర్యలు తీసుకోవాలి

**- ఎసిపి కార్యాలయం ఎదుట ధర్నా**

**- న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్**

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**




కుల బహిష్కరణకు గురిచేసిన విడిసి సభ్యులపై కేసులు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్మూర్ ఎసిపి కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఆర్మూర్ మండలం సుర్బిర్యల్ గ్రామంలో మాదిగల వాటాతో నిర్మించిన 11 మడిగెలలో రావాల్సిన వాటా ఒకటి ఇవ్వాలని అడిగినందుకు కుల బహిష్కరణ చేశారని ఆరోపించారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామంలో వ్యవసాయ పనులకు ట్రాక్టర్ బంద్ చేయించారని, కూలి పనులకు ఎవరు వెళ్ళవద్దని ఆదేశించిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అయినప్పటికీ పోలీసులు గ్రామా బుద్ధి కమిటీ పై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఎసిపి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు మైలారం బాలు పేర్కొన్నారు. రాజకీయ కొత్తలకు తొలగి నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మాదిగలంతా కలిసి చావు డప్పు మోగిస్తామని హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలపై హెచ్చరిస్తూ పత్రిక ప్రకటనలు చేసిన జిల్లా పోలీస్ కమిషనర్ కుల బహిష్కరణ విషయంలో న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ లు గ్రామాన్ని సందర్శించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మైలారం రాము, సీనియర్ నాయకులు ఇందారపు రాజు, సట్లపల్లి గణేష్, మల్కన్న, మంద సంజయ్, సారంగి వినోద్ సుధాకర్ గంగాధర్ నాగయ్య, రాజేశ్వర్, సురేఖ, సవిత, నర్సు బాయ్, సుస్మిత, గంగుబాయి, మాదిగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిస్ట్ అరుణ్ ఆధ్వర్యంలో వైకల్యం ఉన్న 7 గురికి ఫిజియోథెరఫి..!

**- ఐ ఈ అర్ పి ద్యాగలి వెంకటేశం...!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో గురు వారం ఫిజియో థెరపిస్ట్ అరుణ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించినట్లు ఐ ఈ ఆర్ పి ద్యాగలి వెంకటేష్ తెలిపారు గురువారం మండల పరిషత్ కార్యాలయం పక్కన భవిత సెంటర్లో ఏడుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించినట్లు తెలిపారు, సూర్య మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ, క్యాంపు కు 7గురు పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అందించామని , భవిత సెంటర్లో నిర్వహిస్తున్న ఫిజియోథెరపిస్ట్ ద్వారా,దివ్యాంగ పిల్లలలో ఎదుగుదల వుంటుందని అన్నారు, అనంతరం పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత సెంటర్ లో ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం , గురువారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. 7 మంది శారీరక దివ్యాంగులకు మంగళవారం ఫిజియోథెరపీ చేయడం జరిగిందనీ తెలిపారు. వైకల్యం వున్న చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల యువతి యువకులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని ఎవరైనా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అంగవైకల్యం కలిగిన వారిని ఈ భవిత సెంటర్ తీసుకువచ్చి ఉచితంగా ఫిజియోథెరపీ చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , ద్యాగలి వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు

## తపస్ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాస పౌర్ణమి ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి**




తపస్ కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన వ్యాస పౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవం కార్యక్రమంలో రామా రెడ్డి, సదాశివ నగర్,మండలాల విద్యాశాఖ అధికారులు, నిట్టు ఆనందరావు గారిని మరియు జోసెఫ్ గారిని జిల్లా అధ్యక్షులు పుల్లం రాఘవరెడ్డి మరియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని గుర్తు చేశారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని ప్రశంసించారు. విద్యకు మార్గదర్శకులైన మండల MEO లనుఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి, మండల బాధ్యులు మిట్టపల్లి గంగనర్సయ్య , శ్రీనివాస్ గౌడ్ , అంకం సతీష్, కొమ్ము రాకేష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్కొండ పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటిన సి.ఐ శ్రీధర్ రెడ్డి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం బాల్కొండ పోలీస్ స్టేషన్ లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం బాల్కొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో సి ఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది, అలాగే స్థానిక ఎస్సై శైలేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది, సీ.ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి నాటిన మొక్కలను రక్షించాలని అన్నారు, బాల్కొండ పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ప్రతి ఒక్కరూ మొక్కను నాటాలి నాటిని మొక్కను రక్షించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏ.పి.ఓ . ఇందిర మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్ ఆవరణలో 500 మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలోమండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఏపీవో ఇందిర, గ్రామపంచాయతీ సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది,క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారిలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గురు వారం ప్రజాహిత బ్రహ్మకుమారీల ఆధ్వ ర్యంలో ముం దస్తు రక్షాబంధన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సంపత్ కుమార్ కు, ఎస్సై ఆంజనేయు లుకు, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి, రక్షాబంధన్ ప్రాముఖ్యతను వివరించారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు జయ, గంగలత, శనిశెట్టి రాజలింగం, నారాయణ, డాక్టర్ రాజు ఉన్నారు.

## ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి

**-ఎస్సై శివకుమార్**

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అచ్చంపేట్ గ్రామానికి చెందిన గూల సాయిబాబా ఆచూకీ తెలిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. గురువారం. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అచ్చంపేట్ గ్రామానికి చెందిన గుల సాయి బాబా 27 సంవత్సరాలు అనే వ్యక్తి ఈ సంవత్సరం జూలై 25 నాడు ఇంట్లో నుండి బయటకు వెళ్లి ఇప్పటి వరకు అతను ఇంటికి తిరిగి రాలేదని.అతనికి మతిస్థిమితం కూడా సరిగా లేదన్నారు.ఎవరికైనా అతని ఆచూకీ తెలిస్తే ఈ ఫోన్ నంబర్లకు ఎస్సై 8712686172, పిఎస్ 8712666221 సమాచారం ఇవ్వాలన్నారు. సాయిబాబా కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట మాదిగలతో చావు డబ్బు కొట్టిస్తాం

**- మైలారం బాలు హెచ్చరిక**

**సూర్య వేల్పూర్**

ఆర్మూర్ మండలం సుబ్రియాల్ గ్రామంలో మాదిగలను కుల బహిష్కరణ చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆర్మూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు మాట్లాడుతూ గ్రామంలో మాదిగల వాటాతో కట్టినటువంటి 11మడిగాలు మాకు రావాల్సినటువంటి వాటాలో ఒక మడిగెను మాకు ఇవ్వాలని కోరగా మడిగ ఇవ్వకపోగా మాదిగల్ని బహిష్కరిస్తున్నామని మాదిగలకు ట్రాక్టర్ బందు చేయడం కూలి పనులకు మాదిగ మహిళలనుపిలవకపోవడం జరిగింది. దీని విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు కూడా గ్రామాన్ని పోలీసు సంఘర్షణ లేకపోవడం వీడీసీ సభ్యులపై ఎఫ్ ఐ ఆర్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీల విషయంలో పోలీస్ కమిషనర్ చాలా సందర్భాల్లో కమిటీల ఆగడాలపై తీవ్రంగా హెచ్చరిస్తూ పత్రిక ప్రకటనలు చేస్తున్నప్పటికీ వీడీసీలలో మార్పు రాకపోవడం




కేవలం పోలీసుల అలసత్వమే దీనికి కారణమని ఎమ్మార్పీఎస్ భావిస్తుంది. బహిష్కరణ జరిగినప్పుడు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా ఉంటుందని అందుకే ఏసిపి కార్యాలయం ముందు ధర్నా చేయవలసి వస్తుందని అన్నారు . ఇకనైనా కలెక్టర్ , పోలీస్ కమిషనర్, గ్రామాన్ని సందర్శించి సమస్య పరిష్కరించి ఇంకెక్కడ కూడా ఇలాంటి చర్యలు జరగకుండా కఠిన చర్యలు తీసుకునేలా చొరవ చూపాలని ఎమ్మార్పీఎస్ ద్వారావిజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ ద్వారా పోలీస్ అధికారులకు తెలియచేపరచు విషయం ఏమనగా అన్ని గ్రామాల్లోని గ్రామాభివృద్ధి కమిటీ ఆగడాలు శృతిమించుచున్నాయని చట్టాన్ని చేతిలోకి తీసుకొని వ్యక్తులను బహిష్కరణ గురి చేయడం, మానసికంగా వేధించడం జరిమానాలు విధించడం చట్టానికి లోబడి చేయకపోవడం అనేది జరుగుతుందని ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి వీడిసి ఆగడాలను అరికట్టాలని ఎమ్మార్పీఎస్ ద్వారా అధికారులను కోరడం జరుగుతుంది అన్నారు.రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిర్లక్ష్యం వ్యవహరిస్తే మాత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మాదిగలంతా చావు డబ్బు మోగిస్తామని తెలియజేస్తున్నాం ఏసీపి ఆఫీసులో ఏసీపి గారు గ్రామస్తుల పట్ల నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సరైంది కాదని తన తీరు మార్చుకోవాలని పోలీస్ కమిషనర్ ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వెళితే వారి సమస్యను క్షుణ్ణంగా విని కార్యాలయం బయట కూడా వచ్చి వినతి పత్రాలను స్వీకరిస్తున్న తీరును చూసి నేర్చుకోవాలని ఆయనకు తెలియజేస్తున్నాం. నియోజకవర్గ ఇంచార్జ్ మైలారం బాలు మండల అధ్యక్షులు మైలారం రాము, సీనియర్ నాయకులు రాజు, ఇందరపు సట్లపల్లి గణేష్ , సట్లపల్లి మాల్కన్నా మంద సంజయ్, సాగంటి వినోద్ , సుధాకర్,గాంధీ గంగాధర్ సగంతో నాగయ్య షక్కరయ్య రాములు రాజేశ్వర్ సురేఖ సవిత నర్సుబాయి సుస్మిత గంగూభాయ్ మాదిగ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మాత్రలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం మండల వైద్యాధికారి హేమీమా ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి రక్త పరీక్షలు చేసి అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. చేతులు శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని వివరించారు. ఈనెల 11వ తేదీన నట్టల నివారణ మాత్రలను 19 సంవత్సరాల లోపు విద్యార్థులందరూ వేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఆరోగ్య సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని అకస్మితంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా, ప్రతినిధి**



కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను రోగులకు అందుతు న్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు.- ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనానికి విద్యుత్ సరఫరా గురించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే నీటి వసతి కల్పన గురించి కల్పించుట గురించి కావలసిన ఏర్పాట్లు చేయాలని గ్రామ కార్యదర్శిని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించినారు.- రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచిం చారు.- రాత్రి వేళల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన సముదాయ ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు వారిని ఆదేశించారు.-ఆయుష్మాన్ ఆరోగ్య మందిరి కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు.- కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. చంద్రశేఖర్, జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభు దయా కిరణ్ మరియు మండల వైద్యాధికారి డాక్టర్ జోహార్ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతితో అనుబంధానికి వృక్షాలకు రాఖి

**సూర్య- నవీపేట్**



సాధారణంగా సోదరీమణులు తమ తోబుట్టువులైన సోదరుల కుడిచేతి మనికట్టు వద్ద రాఖీలు కట్టి సాంప్రదాయ బద్ధంగా రక్షాబంధన్ పండగను ఘనంగా జరుపుకుంటారు. రాఖీ పండుగ కేవలం తోబుట్టువులకు మాత్రమే కాదంటూ మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు వినూత్నంగా వృక్షాలకు రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు జీవితాంతం రక్షణగా ఉండాలనే నమ్మకంతో అన్న తమ్ముళ్లకు, అక్క చెల్లెళ్ళు చేతులకు సాంప్రదాయబద్ధంగా రాఖీలు కడతారు. కానీ మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు తోబుట్టువులే కాకుండా ప్రకృతి నుంచి కూడా రక్షణ ఉండాలనే సదుద్దేశంతో వృక్ష రక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించి చెట్లకు రాఖీలు కట్టి వృక్ష రక్ష బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వృక్ష రక్ష బంధన్ అనేది చెట్లను రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడడానికి జరుపుకునే గొప్ప కార్యక్రమం. దీని ద్వారా ప్రజలు పర్యావరణం పట్ల అవగాహన పెంచుకుంటారని ప్రకృతిని పరిరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించుకుంటారని. చెట్లను తోబుట్టువులుగా భావించి వాటిని రక్షించాలనే మంచి ఉద్దేశంతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ జయంత్ రాజ్ మాట్లాడుతూ. రాఖీ పౌర్ణమి వచ్చిందంటే ఆడ పడుచులు పుట్టింటికి చేరుకొని సోదరులకు రాఖీ కట్టి రక్షణగా నిలువాలని, తమను పదికానుల పాటు చల్లగా చూడాలని కోరుకుంటారు కాబట్టి ఈ పండుగను రక్షాబంధన్ గా పిలుస్తారని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే చెట్లను మనిషి అభివృద్ధి పేరుట నరికేస్తూ ప్రకృతి కోపానికి గురవు తున్నాడని, చెట్లు లేకపోతే కలిగే నష్టాన్ని పాఠశాల విద్యార్థులు గుర్తించి వృక్ష రక్షబంధన్ నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకా రం అందిస్తున్నందుకు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, పద్మావతి, అనిత, మానస తో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పిట్లంలో చేనేత కార్మికుల దినోత్సవం

**సూర్య పిట్లం**




కేంద్రంలోని చేనేత సహకార సంఘం వద్ద గురువారం చేనేత కార్మికుల దినోత్సవాన్ని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చేనేత సహకార సంఘం సభ్యులు ముందుగా మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాల్లు అర్పించి జాతీయ చేనేత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల చేనేత సంఘం అధ్యక్షుడు సనపుల కృష్ణ, ఉపాధ్యాక్షుడ లోక శ్రీనివాస్, సభ్యులు చుక్క శీను, సంతోస్, మనోహర్, నర్సిహులు, బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ విద్యార్థులకు పిజియోథెరపి పరీక్షలు

**సూర్య పిట్లం**



మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో వికలాంగ విద్యార్థుల కోసం గురువారం పిజియోథెరపి క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఈఆర్పి కమల్ కిషోర్ మాట్లాడుతు పిజియోథెరపి క్యాంపులో భాగంగా ఇక్కడికి వచ్చిన వైద్యురాలు సారిక కేంద్రంలోని వికలాంగ చిన్నారులకు పరీక్షలు నిర్వహించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు చిన్నారులకు ఇంటి వద్ద చేసే వ్యాయామం గురించి ఆమె విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**- పెండింగ్ పనులపై ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి విద్యుత్, మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్‌బి, హౌసింగ్, పంచాయతీ రాజ్ తదితర శాఖల ఇంజినీరింగ్ అధికారులతో డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు, ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్బన్ ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధులు అందుబాటులో ఉన్నందున, విద్యుత్ కనెక్షన్లు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న కల్వర్టులు, రోడ్లు, వంతెనల పనులను వేగవంతంగా జరిపించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఒక్కో పని వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలలో అదనపు తరగతి గదులు, టాయిలెట్స్ పనులు, అదనపు కలెక్టర్ల నివాస బంగ్లాలు ఇత్యాది భవన నిర్మాణాలు వేగంగా పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. న్యాయాధికారుల భవనాలకు, ఆర్ అండ్ బీ అతిథి గృహంకు మరమ్మతులు నాణ్యతతో చేపట్టి గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. జీ జీ హెచ్ ఆసుపత్రిలో లీకేజీలు, ఫ్లోరింగ్, కిటికీల అద్దాల మరమ్మతులు కూడా వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు కార్యస్థానాల్లో ఉంటూ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షలో సంబంధిత శాఖల ఈ.ఈ లు, డీ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

# సజ్జన్నపల్లిలో దోమల నివారణ చర్యలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని సజ్జన్నపల్లి గ్రామంలో గురు వారం లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాం బాయ్ దోమల నివారణ చర్యలు చేపట్టారు. సబ్ యూనిట్ అధికారి డాక్టర్ గోవిందరెడ్డి, సామాజిక ఆరోగ్య అధికారి ఠాగూర్ ల ఆధ్వర్యంలో గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి లార్వా,ఫీవర్ సర్వే చేశారు. నాలుగు లార్వా పాజిటివ్ ప్రదేశం గుర్తించి తొలగించినట్లు తెలిపారు.పెద్ద దోమలు నశింపజేయుటకు ప్రతి ఇంటిలో ఏమో ఫాస్ట్ మిశ్రమం స్ప్రే చేయడం జరిగిందన్నారు. మలేరి యా జ్వరం అనుమానంతో ఉన్న రోగులను గుర్తించి రక్తనమోలను సేకరి ంచి చికిత్స నిర్వహించినట్లు పేర్కొన్నారు. జలుబు దగ్గు కీళ్ల నొప్పులు ఉన్న రోగులకు చికిత్స చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. వాట ర్ ట్యాంకులలో ఓపెన్ డ్రైనేజీ ల వద్ద కీటక నాసిని తిమోపస్ మిశ్రమను స్ప్రే చేసి లార్వాదశలను నశింపచేసామన్నారు. గ్రామపం చాయతీ సిబ్బంది సహకారంతో గ్రామంలోని పరిసర ప్రాంతం శానిటేషన్ చర్యలు చేపట్టి ప్రజలకు దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించమన్నారు.ఈ కార్యక్రమంలో ఫరీదా బేగం,పంచాయతీ కార్యదర్శి,ఆరోగ్య పర్యవేక్షకులు,వైద్య సిబ్బంది, ఆరోగ్య,అంజలి, లావణ్య, రజిని,ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వరలక్ష్మి వ్రత పూజ - భక్తులందరికి అమ్మవారి అనుగ్రహం

- ఈ వ్రతాన్ని ఆచరిస్తే అష్టలక్ష్మిలను పూజించిన ఫలితం - వరలక్ష్మి వ్రతం పాపాలను తొలగించి లక్ష్మి దేవి అనుగ్రహన్ని కల్గిస్తుంది



సూర్య మోపాల్

హిందూ సంప్రదాయంలో శ్రావణ మసానికి ఒక విశిష్టమైన స్థానం ఉంది. ఈ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారం. దేవాలయాలు భక్తులతో కళకళ లాడుతుంటాయి. వివాహిత మహిళలకు ఈ మాసంచాలా ముఖ్యమైనది. శ్రావణ శుక్ల పక్షం లో పౌర్ణమికి ముందు వచ్చేశుక్రవారం నాడు జరుపుకునే వరలక్ష్మి వ్రతం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ వ్రతాన్ని ఆచరిస్తే అష్ట లక్ష్ములను పూజించినంత ఫలితం దక్కుతుం దని నమ్మకం ఈ పార్వదినాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక తదితర రాష్ట్రాల్లో మహి ళలు భక్తి శ్రద్ధలతో జరుపుకుం టారు. వరలక్ష్మి దేవి శ్రీ మహా విష్ణువు సతీమణి. ఈమె వరాలను ప్రసాదించే తల్లిగా పూజిస్తారు. వరలక్ష్మి వ్రతం పాపాలను తొలగించి, లక్ష్మి దేవి అనుగ్రహన్ని కలిగిస్తుంది. ఈ వ్రతం ఆచరించడం వలన ధన, కనక, వస్తు, వాహనాది సంపదలు కలుగుతాయి. వరలక్ష్మి వ్రతాన్ని ముఖ్యంగా సుమంగళి మహిళ లు నిర్వహిస్తారు. తద్వారా వారు దీర్ఘకాలం సుమంగళిగా ఉండే వరాన్ని పొందుతారు. ఒక వేళ శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వ్రతం చేయడం సాధ్యంకాకపోతే, ఆ మాసంలో వచ్చే ఏ శుక్రవారమైనా ఈ వ్రతాన్ని ఆచరించ వచ్చు అయితే, శ్రావణ మాసంలో రెండో శుక్రవారానికి ప్రాముఖ్యత ఎక్కువ.

**వరలక్ష్మి వ్రాతానికికావలసిన పూజ సామాగ్రి**

**పూజ ద్రావ్యలు:** పసుపు, కుంకుమ, గంధం, పూల మాలలు, విడిపూలు, తమలపాకులు, వక్కలు, ఖర్జురాలు, అగర్బత్తి, కర్పూరం, చిల్లర నాణేలు, కొబ్బరికాయలు, పండ్లు, మామిడి ఆకులు, కలశం.

**నావేద్యం:** రెండు రకాల స్వీట్లు, బియ్యం, పంచామృతం, లేదా పాలు.

**ఇతరవస్తువులు:** పసుపురాసిన తోరం, దీపాలు, దీపపు కుందులు, నూనె, వత్తులు, హారతికి కావలసిన సామాగ్రి, ఒక తెల్లటి వస్త్రం, రెండు రవికెవస్త్రాలు,అమ్మవారి ఫోటో, బియ్యం పిండి.

వరలక్ష్మి వ్రతం పూజ విధానం:ప్రతి రోజు ఉదయాన్నే లేచి, తల స్నానం చేసి ఇల్లు శుభ్రం చేసుకోవాలి. అతర్వాత పూజ మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసి,బియ్యం పిండి తో ముగ్గు వేసి, అమ్మవారి ఫోటోను లేదా కలశాన్ని ఉంచాలి.

**తోరం తయారు చేయడం :**

తెల్లటి దారాన్ని ఐదు లేదా తొమ్మిది పోగులు చేసి పసుపురాసుకోవాలి. ఈ దరానికి ఐదు లేదా తొమ్మిది పువ్వులు కట్టి, ముడులు వేయాలి. ఇలా తయారు చేసుకున్న తోరాలను పూజ పీఠం వద్ద ఉంచి, అక్షంతలు, పసుపు, కుంకుమల తోపూ జించాలి.ఏ శుభ కార్యక్రమానికి విఘ్నాలు కలగకుండా ముందుగా గణపతిని పూజించడం ఆచారం "వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ " వంటి శ్లోకాలతో పసుపుగణపతిని పూజించాలి. పువ్వులు, ధూపం, దీపం, బెల్లం, లేదా పండ్లతో నైవేద్యం సమర్పించి, అక్షింతలు శిరస్సుపై వేసుకోవాలి.

**కలశ పూజ :**

గణపతి పూజ తర్వాత కలశంపై పువ్వులు లేదా అక్షింతలతో పూజ చేయాలి. "కలశస్య ముఖే విష్ణు: కంటే రుద్ర:సమాశ్రిత: అనే శ్లోకంతో కలశం లోని నీటిని భగవంతుడిపై, పూజ ద్రావ్యాలపై, తలపై చల్లుకోవాలి.

**అష్టోత్తర శతనామావళి:**

వరలక్ష్మి దేవిని షోడశోపచారాలతో, పువ్వులతో అంగ పూజ చేయాలి."శ్రీ వరలక్ష్మి అష్టోత్తర శతనామావళి" చదువుతూ అమ్మ వారిని పూజించాలి.

**తోర పూజ కథశ్రవణం:**

తోరాన్ని అమ్మవారి వద్ద ఉంచి, అక్షింతలతో పూజించాలి. పూజ అనంతరం, ఈ క్రింది శ్లోకాలు చదువుతూ తోరాన్ని కుడి చేతుకి కట్టు కోవాలి. "బద్నామి దక్షినే హస్తే నవ సూత్రం శుభప్రదం" పుత్ర పౌత్రాభివృద్ధించ మమ సౌభాగ్యం దేహిమే రమే". తర్వాత శివుడు పార్వతికి ఉపదేశించిన చారుమతి వ్రత కథను వినాలి. కథ పూర్తియ్యాక అక్షింతలు శిరస్సు పై వేసుకోవాలి.

**వ్రత సమాప్తి:**

పూజ తర్వాత ముత్తాయిదువులకు తాంబూలాలు ఇవ్వాలి.అందరికి తీర్థ ప్రసాదాలుపంచి, వ్రతం చేసినవారు వాటిని స్వీకరించాలి, రాత్రి పూట ఉపవాసం ఉండి. నిచ్చలమైన భక్తితో అమ్మవారిని ప్రార్థిస్తే వారాలందించే ఆ తల్లి కరుణ అభిస్తుంది. ఈ వ్రతం ఆచరించడానికి కఠిన నియమాలు అవసరం లేదు, కేవలం నిచ్చలమైనభక్తి, ఏకాగ్రత చిత్తం ఉంటె చాలు.

**వరలక్ష్మి వ్రతం వల్ల కలిగే లాభాలు:**

ఈ వ్రతాన్ని ఆచరించడం వలన లక్షిమిదేవికృప కలిగి, కేవలం ధన సంపదే కాకుండా, ధాన్యసంపద,పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద, వంటి సకల సంపదలు లభిస్తాయి. వర అంటే శ్రేష్ఠమైన అని కూడ అర్థము అందుకే ఈ వ్రతం సర్వశుభాలను సకల సౌభాగ్యలను ప్రసాదిస్తుంది.ఈ పర్వదినంఅందరికి సుఖశా%శీ%తులను ఐశ్వర్యాన్ని అందించాలని కోరుకుందాం.సర్వే జన సుఖినే భవంతు.

# పీ.హెచ్.సీల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి - డొంకేశ్వర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్ - ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియా సందర్శన



సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ చికిత్సలతో పాటు గర్భిణీలకు స్థానికంగానే సుఖ ప్రసవాలు (కాన్పులు) కూడా చేయాలని అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, సహకార సంఘం ఎరువుల గోడౌన్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు. ముందుగా, పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్, ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ తో పాటు దీని పరిధిలోని ఆరు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన బ్లడ్ శాంపిల్స్ ను డీ.హబ్ కు పంపిస్తున్న తీరును పరిశీలించారు. వ్యాక్సినేషన్, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల అమలు, ఏ.ఎన్.సీ చెకప్ లు, గ్రామాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలు గురించి ఆరా తీశారు. సుశిక్షితులైన స్టాఫ్ నర్స్ ఉన్నప్పటికీ స్థానికంగా కాన్పులు ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతీ నెల కనీసం రెండు కాన్పులు స్థానికంగా జరిగేలా కృషి చేయాలని, గర్భిణీలకు స్థానిక పీ.హెచ్.సీలో డెలివరీ చేసే సదుపాయం అందుబాటులో ఉందని ఏ.ఎన్.ఎంలు, ఆశాల ద్వారా వివిధ సమావేశాలలో మహిళలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభాంకర్ కు సూచించారు. నార్మల్ డెలివరీలతో పాటు, అన్ని రకాల వైద్య సేవలు పీ.హెచ్.సీల ద్వారా అందినప్పుడే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం పెంపొందుతుందని అన్నారు. కాగా, పీ.హెచ్.సీ పనితీరు చక్కగా ఉందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సాబేర బేగంలను ఆదేశించారు. విద్యార్థులు ముఖ హాజరు నమోదును పరిశీలించగా, పలువురు విద్యార్థులు హాజరును ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయకపోవడాన్ని గమనించారు. ఎం.ఈ.ఓ రామకృష్ణను ఫోన్ ద్వారా ఈ విషయమై కలెక్టర్ ప్రశ్నించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం అమలును ఎందుకు పర్యవేక్షించడం లేదని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సాంకేతిక ఇబ్బంది ఉంటే, సంబంధిత విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని, బహుళ ప్రయోజనాలను ఆశిస్తూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ హాజరు విధానం నూటికి నూరు శాతం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు - మన బడి కింద నూతనంగా నిర్మించిన తరగతి గదుల గోడలపై పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇంకనూ ఏమైనా సదుపాయాలు అవసరం ఉంటే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులో ఉన్న క్రీడా పరికరాల గురించి ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల సేల్ పాయింట్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో సమీక్ష జరిపారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియా సందర్శన చిన్నయానాం శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఏరియాను కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి పర్యాటకులు ఈ ప్రదేశానికి వస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ డీ.ఈ రవికి సూచించారు. బ్యాక్ వాటర్ ఏరియాలో నిలువ ఉన్న నీటిమట్టం, గోదావరి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురిసి, ఎగువన గల మహారాష్ట్ర నుండి గోదావరికి వరద ప్రవాహం పెరిగిన సమయాలలో గోదావరి తీర ప్రదేశాలకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. పరీవాహక ప్రాంతాల ప్రజలను కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. బ్యాక్ వాటర్ ఏరియాను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దే ప్రతిపాదనల గురించి అడిగి తెలుసుకుని, అందుకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## అయ్యప్ప సన్నిధానానికి మాజీ వైస్ ఎంపీపీ విరాళం

సూర్య- బిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప సన్నిధాన నిర్మాణానికి గురువారం భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు. కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్ 16 వేల రూపాయలు, మాజీ ఎంపీపీ లక్ష్మణ్ యాదవ్ పదివేల ఒక వంద 16 రూపాయలు, న్యాయవాది దేవరాజు గౌడ్ 11 వేల116 రూపాయల విరాళాన్ని సన్నిధాన కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి, సాయి రెడ్డి, అంజా గౌడ్ సభ్యులు ఉన్నారు

## జర్నలిస్ట్ కాలనీలో చోరీ



సూర్య బాన్సువాడరూరల్.

బాన్సువాడ మండల కేంద్రంలోని జర్నలిస్టు కాలనీలోని దేవారం అఖిల స్వగృహంలో దొంగల పడి నగదు దోచుకెళ్ళారు. అఖిల ఇంట్లో ఆమె అక్క సుగుణ నివాసం ఉంటున్నారు.గత ఐదు రోజుల క్రితం ఆమె ఆరోగ్యం బాగోలేక బాన్సువాడ నుంచి కుమారుని ఇంటికి వేరే గ్రామం వెళ్లారు. గుర్తు తెలియని దొంగలు ఇంట్లో చొరబడి నగదు దోచుకెళ్లారు. సుగుణ తెలిపిన వివరాల ప్రకారం తాను ఐదు రోజుల క్రితం హైదరాబాదులో నివాసం ఉంటున్న తన కొడుకు ఇంటికి వెళ్లానని గురువారం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని ఇంట్లో వస్తువులని చిందర వందరగా పడి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చానని, రెండున్నర లక్షల రూపాయలు నగదు దోచుకెళ్లారని వాపోయారు. బాన్సువాడ సీఐ అశోక్ సంఘటన స్థలంలో దర్యాప్తు చేపట్టారు.

## నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.. మనమిద్దరం దేశానికి రక్ష...!

-ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పండగ వేడుకలు

సూర్య ఎల్లారెడ్డి

నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.. మనమిద్దరం దేశానికి రక్ష.. అంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్లో గురువారం రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. రక్షాబంధన్ కార్యక్ర మంలో భాగంగా విద్యార్థినిలు విద్యార్థులకు ఉపాధ్యాయినీలు ఉపాధ్యాయు లకు రాఖీ కట్టి పండగను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ... దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉం డాలని అన్నారు. రాఖీ పండగ పురస్కరించుకొని ప్రతి ఒక్కరం ఒకరికొకరు రక్షణగా ఉంటూ దేశ రక్షణ, సంస్కృతి సంప్రదాయాల కోసం పనిచేయాల ని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాంధీ వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్ ఏబీవీపీ నాయకులు తులసిదాస్, వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.